Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 270 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :270 | శనివారం 27 సెప్టెంబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774





## మోదీ-పుతిన్ మధ్య అలాంటి సంభాషణేమీ జరగలేదు

- నాటో చీఫ్ వ్యాఖ్యలను ఖండించిన భారత్
- ప్రధాని మోదీ, పుతిన్ మధ్య అలాంటి చర్చలు ఏమీ జరగలేదు
- 'రష్యా నుంచి చమురు కొంటోందన్న కారణంగా భారత్‌పై ట్రంప్ విధించిన అదనపు సుంకాలు రష్యాపై పెద్ద ప్రభావాన్ని చూపుతున్నాయి.

# లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడమే లక్ష్యం

- వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది
- పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలి
- రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉంది
- లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయమూ తగ్గుతుంది
- పైప్ లైన్ మార్గం కీలకం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశం పై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షల కోట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందని తెలిపారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయమూ తగ్గుతుందని వెల్లడించారు సీఎం చంద్రబాబు. ఇది ఉత్పత్తిదారులు, వినియోగదారులతోపాటు అందరికీ ప్రయోజనం - మిగతా 3లో



## తీవ్ర అల్పపీడనం.. భారీ వర్షాలు

**అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి**

**అధికారులతో సమీక్షించిన హోం మంత్రి అనిత**

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్న నేపథ్యంలో, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ, ఎటువంటి అత్యవసర పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తిగా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా కోస్తాంధ్ర, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. సహాయక చర్యల కోసం పోలీస్, ఫైర్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని హోం మంత్రి ఆదేశించారు. మత్స్యకారులు - మిగతా 3లో




## చాలా దేశాల్లో అవసరమైనంత శ్రామిక శక్తి లేదు

- విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్
- "గ్లోబల్ వర్క్‌ఫోర్స్ ఎక్కడ ఉండాలన్నది రాజకీయంగా చర్చనీయాంశం
- చాలా దేశాల్లో జనాభా పరిస్థితుల కారణంగా డిమాండ్‌ను కూడా పూర్తి చేసుకోలేని పరిస్థితి నెలకొంది
- హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.



## 2417 మంది అమెరికా నుంచి భారత్‌కు

- "భారత ప్రభుత్వం చట్టపరమైన వలస మార్గాలను ప్రోత్సహిస్తుంది
- అక్రమ వలసలను వ్యతిరేకిస్తుంది
- అక్రమ వలసలను ప్రోత్సహించే వ్యక్తులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం"
- విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడి

## 5 నుంచి 9 ఏళ్ల వయసున్న పిల్లల్లో ట్రైగ్లిజరైడ్స్ అధికం

- రక్తంలో ట్రైగ్లిజరాయిడ్స్ అధికంగా ఉంటే, భవిష్యత్తులో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం
- జమ్మూకశ్మీర్, వెస్ట్ బెంగాల్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాల పిల్లల్లో ఇది మరీ ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం రిపోర్టు

# డయేరియా వ్యాప్తి నివారణకు చర్యలు



- అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్
- ఎక్కడైనా డయేరియా, జిఇ వంటి కేసులు వస్తే వెంటనే ఆప్రాంతాలను పూర్తిగా కంటైన్మెంట్ ఏర్పాటు
- వివిధ ఫుడ్ స్టాల్స్‌ను పూర్తిగా నిలిపివేయడంతో పాటు మంచినీటి పైపు లైన్ల లీకేజీలను పూర్తిగా నియంత్రాంచాలి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్ర వ్యాప్తంగా జిఇ, డయేరియా వంటి సీజనల్ గా వచ్చే వ్యాధులు వ్యాప్తి కాకుండా జిల్లా కలెక్టర్లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన సీజనల్ కండిషన్స్ అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఎక్కడైనా డయేరియా, జిఇ వంటి కేసులు వస్తే వెంటనే - మిగతా 3లో



## మీ ఫైటర్‌జెట్స్ వస్తే కూల్చేయడానికి సిద్ధం

- రష్యాను హెచ్చరించిన ఐరోపాదేశాలు
- తమ విమానాలు ఎస్తోనియా గగనతలంలోకి చొరబడలేదు
- నాటో మద్దతు లేకుండా కీవ్ అటువంటి ఆపరేషన్లు చేయలేదు
- నాటో కూటమి పూర్తి శక్తితో స్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఐరోపా దేశాలు రష్యాను హెచ్చరించాయి

# ఎస్కేయూ అక్రమాలపై విచారణకు కమిటీ



- విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్
- కంప్యూటర్ల కొనుగోలులో దుర్వినియోగం, యూనివర్సిటీ వాహనాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, నియామకాలు, రిక్రూట్‌మెంట్‌లో రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడంపై కమిటీ
- వంద రోజుల్లో నివేదిక తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం
- పారదర్శకంగా విశ్వవిద్యాలయాలు నడిపించాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఉంది

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

అనంతపురం శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీలో 2019-24 నడుమ జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ శాసనసభలో తెలిపారు. కంప్యూటర్ల కొనుగోలులో దుర్వినియోగం, యూనివర్సిటీ వాహనాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, నియామకాలు, రిక్రూట్‌మెంట్‌లో రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడంపై కమిటీ వేస్తామన్నారు. వంద రోజుల్లో నివేదిక తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. - మిగతా 3లో



## వీలైనంత త్వరలోనే అమెరికాతో ఒప్పందం

- కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడి
- పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాల చర్చలు సానుకూల దృక్పథంతో కొనసాగుతున్నాయి
- ఈ చర్చలు ఫలప్రదమై త్వరలోనే ఒప్పందం ఖరారవుతుందనే సంకేతాలు
- వాణిజ్య ఒప్పందంలోని వివిధ అంశాలపై భారత ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వంతో నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహించినట్లు వాణిజ్య శాఖ వెల్లడి

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, సెప్టెంబర్ 26:**
విజయవాడలో ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.యం. థామస్, వెదురుకుప్పం మండలం గంటా వారిపల్లి గ్రామానికి చెందిన క్యాన్సర్ వ్యాధితో బాధపడు తున్న సిద్ధమ్మకి సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.2,50,000 విలువైన వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం లోపెరియా స్వామి రెడ్డి ఎస్ ఆర్ పురం మండల యువత అధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి జనసేన యువనాయకుడు చందు నరసింహా రెడ్డి పాల్గొన్నారు.

## తమిళనాడు పోలీసులచే గంజాయి తరలింపులో వ్యక్తి పట్టుబడిన ఘటన పట్ల జనసేనపార్టీ తీవ్రఆవేదన వ్యక్తం చేసింది.




**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, సెప్టెంబర్ 26:**
కుప్పం జనసేనపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కుప్పం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ నరేష్ మాట్లాడుతూ, తాజాగా ఒక వ్యక్తి, జనసేన పార్టీకి చెందిన కార్యకర్తగా గుర్తించబడినవాడు, తమిళనాడు పోలీసులచే గంజాయి తరలింపులో పట్టు బడిన ఘటన పట్ల జనసేన పార్టీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తుందన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇలాంటి చట్టవిరుద్ధమైన పనులను సహించరు. జనసేన పార్టీ నైతిక విలువలు, క్రమశిక్షణ, చట్టపరమైన విషయంలో ఎప్పుడూ రాజీ పడదు అందువల్ల, ఆ వ్యక్తిని ఇకపై పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన్ననీయం అన్నారు. పార్టీకి సంబంధించిన ఏ విధమైన కార్య క్రమాలలోనూ అతనికి స్థానంలేదు. జనసేన పార్టీ తరఫున స్పష్టంగా తెలియ జేస్తున్నాము అని తెలిపారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడిన వ్యక్తులు పార్టీకింద కొనసాగ లేరు. పార్టీ పూర్తిగా ప్రజాసేవ, శుద్ధమైన రాజకీయాలకు అంకితమై ఉంది. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటాము. కార్యక్రమంలో జన సేన పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తమిళ్ శాఖ పరిశోధక విద్యార్థి ఎం.సెంతమరైకి డాక్టరేట్



**గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలోని ద్రావిడ విశ్వవిద్యాలయం తమిళ భాష, అనువాద అధ్యయనశాఖ లో పరిశోధనలు చేసిన ఎం.సెంతమరైకి డాక్టరేట్ లభించింది. 20వ శతాబ్దపు తోల్కప్పియం గ్రంథాల యొక్క పాఠ్య నాణ్యతఆయన అనే అంశం పై డా. జి.మరియప్పన్ పర్యవేక్షణలో పరిశోధనను పూర్తి చేశారని కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో చెప్పారు. ఈమె తమిళ అనువాదకుడు, భారతీయ భాషా సమితి, విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం,న్యూఢిల్లీ విధులు నిర్వహిస్తున్నారు.

# సరస్వతి అమ్మవారి ప్రత్యేక పూజాలు



**గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలోని ద్రావిడ విద్యాలయంలోని ప్రధాన గ్రంథాలయం నందు నెలకొల్పిన సరస్వతి అమ్మవారి పూజా కార్యక్రమంను దసరా నవరాత్రులు సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య దొరస్వామి మరియు ఆచార్య కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్యామల, ఆచార్య శ్రీనివాస్ కుమార్, గ్రంథాలయ సిబ్బంది, ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ.



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
వీకోట పట్టణం దుర్గానగర్‌లో వెలసియుండు శ్రీదుర్గా మాత 14వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజు అమ్మవారు మహాలక్ష్మిగా ప్రజలకు దర్శన నిచ్చినది. అమ్మ వారి అభిషేకము, పూజలులో భాగంగా దుర్గామాత ఆలయమాజీ ధర్మకర్త సీఎం సుబ్రహ్మణ్యం రాజు కుటుంబము, ఉపాధి హామీ ఎపిఓ సిబ్బం ది, ప్రత్యేకంగా పాల్గొన్నారు. కార్యక్రమాలలో భక్తులు అశేషసంఖ్యలో పాల్గొన్నారు. అమ్మ వారి దర్శనము తీర్థప్రసాదాల అనంతరము భక్తులకు ప్రసాదవినియోగ ము జరిపించినారు. కార్యక్రమంలో ఆల యధర్మకర్త డాక్టర్ ఎస్ ఆర్ దామోదర్ రెడ్డి సెక్రటరీ వై జగన్మోహన్ రెడ్డి, ఆలయ పాలకమండలి పాల్గొని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు ఎదురుకాకుండా సహాయ సహకారాలు అందించినారు.

# కుప్పం పట్టణంలో వెల్కమ్ ఆర్చ్ నిర్మాణానికి భూమి పూజ






**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుప్పం పట్టణంలో జరుగుతున్న పట్టణ సుందరీకరణ పనులలో భాగంగా కడా పురపాలక సంఘం సంయుక్తంగా పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రధాన రహదారి పై వెల్కమ్ ఆర్చ్ నిర్మాణానికి కడా పిడి వికాస్ మరమ్మత్, పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాసరావు పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టి, కడ పిడి స్వయంగా పూజ నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి, ఆర్చ్



నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, కడ డైరెక్టర్ సతీష్ , నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు, పట్టణ కోర్ కమిటీ సభ్యులు, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వేణు, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, క్లస్టర్ ఇన్చార్జి రోహిత్, క్లస్టర్ కో ఇన్చార్జిలు శ్యామ్ సుందర్, తిరుమగళ్, షాది మహల్ మాజీ అధ్యక్షులు అన్సర్ భాష, కౌన్సిలర్లు జిమ్ దాము, సోము, సురేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, నాయకులు ముత్తు, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ అధ్యక్షులు జాకీర్ చేత బిర్లా ఓపుస్ పెయింట్స్ షాప్ ప్రారంభం



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, సెప్టెంబర్ 26:**
కుప్పం పట్టణంలో బిర్లా ఓపుస్ పెయింట్స్ మొదటి బ్రాంచ్ కాగా రెండవ బ్రాంచ్ శుక్రవారం కుప్పం పట్టణంలోనీ కుప్పం బైపాస్ లింక్ రోడ్డు ఎంఆర్‌డి సర్కిల్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీడీపీ కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగ అధ్యక్షులు జాకీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి, షాప్ యజమానులు పటేల్ బాబు, అఫ్జల్ పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జాకీర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్లు రెండో విడత రిజిస్ట్రేషన్లు ప్రారంభం ప్రిన్సిపాల్ డా"బి.అన్నపూర్ణ శారద



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
వెదురుకుప్పం డా"వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం సెకండ్ ఫేస్ రిజిస్ట్రేషన్ కొరకు అనగా 29-09-2025 చివరితేదీ అని కళాశాల ప్రిన్సిపల్ డా. బి.అన్నపూర్ణ శారద ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ తత్సమాన విద్యార్హత కలిగిన విద్యార్థులు చేరదలిచినవారు సంబంధించిన సర్టిఫికెట్లన్నీ ఒరిజినల్‌తో పాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలతో కళాశాలకు వచ్చి సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు: డా.భరణి నాథ్ రెడ్డి 9885125771, నరేంద్ర బాబు 7702917803, డా. భీమ మోహన రావు 9704425888

## కుప్పం పురపాలక సంఘం ఆధ్వర్యంలో లోక్ కళ్యాణ మేళా కార్యక్రమం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కుప్పం పురపాలక సంఘం అధ్యక్షులు సెల్వరాజు ఆధ్వర్యంలో పురపాలక సంఘం, మెప్మా సంయుక్తంగా కమిషనర్ శ్రీనివాస రావు, పలు బ్యాంకుల మెనజర్లతో కలిసి లోక్ కళ్యాణ మేళా కార్యక్రమాన్ని పురపాలక సంఘం కార్యాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణ పరిధిలోని వీధి వ్యాపారులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరంగా తెలియజేస్తూ... వారికి గుర్తింపు కార్డులను, ధ్రువపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మునిరాజులు విచ్చేయగా స్థానిక టిడిపి నాయకులు నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు, పట్టణ కోర్ కమిటీ సభ్యులు, 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్, కుప్పం నియోజకవర్గం టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు మంజునాథ్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి నరేష్, రెస్కో డైరెక్టర్ శివ దేవర్, ఏఎంసి ఎక్స్ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, వన్య కుల క్షత్రియ కుల సంఘం రాష్ట్ర డైరెక్టర్ వేణు, నియోజకవర్గ టిడిపి మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, డీకేపల్లి యూనిట్ కో ఇన్చార్జి వేలు తదితరులు పాల్గొని, వీధి వ్యాపారుల వ్యాపార అభివృద్ధికి, ఆర్థిక అవసరాలకు అనుగుణంగా బ్యాంకులు తక్కువ వడ్డీకి రుణ సదుపాయం కల్పించి, వీది వ్యాపారులకు అండగా ఉండాలని కోరడం జరిగింది.

## ఆదాయ పన్ను చెల్లింపు విషయంలో అజాగ్రత్త వద్దు

**చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**



**ఆదాయ పన్ను** విషయంలో అజాగ్రత్తగా ఉండకుండా చెల్లింపులు చేయాలని జిల్లా ఇన్కమ్ టాక్స్ అధికారి కె.వి.రమణారావు అన్నారు. స్థానిక రాజా మహల్ హెూటల్ నందు ఆదాయప న్నుల చెల్లింపుదారుల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్కమ్ టాక్స్ జిల్లా అధికారి రమణారావు మాట్లాడుతూ, టాక్స్ పేయర్స్ ప్రభుత్వ నిబంధనల మేరకు కచ్చి తంగా తమ ఆదాయానికి సంబంధించిన పన్నులను చెల్లించాలని సూచించారు. ఆదాయపు వివరాలను ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ఆదాయపన్నుల శాఖ అధికారులకు తెలి యజేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. ఎలాంటి అనుమానాలు ఉన్న ఆదాయ పన్నులు చెల్లింపు అధికారుల ను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమా ర్, కార్యాలయ సూపర్వైజర్ అశోక్, భరత్, ఆడిటర్లు రమేష్ బాబు కు మరేంద్ర చౌదరి సిబ్బంది సుమిత్ కుమార్, గుణశేఖర్లతోపాటు పలువురు టాక్స్ పేర్లు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు కాస్మోటిక్ పంపిణీ



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
అన్నమయ్యజిల్లా పీలేరు పంచాయతీ కార్మికులకు ఎనిమిది నెలలు పెండింగ్లో ఉన్న కాస్మోటిక్ వస్తువులను సర్పంచ్ హబీబ్ భాషా అధికారులు, వార్డు మెంబర్లుతో కలిసి120 మంది కార్మికులకు పంపిణీ చేయడం జరిగింది. పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని తెలిపారు. వర్షాకాలం వల్ల కాలువలు డ్రైనేజీ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీ డాక్టర్స్

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**






పలమనేరు నియోజకవర్గం పలమనేరు పట్టణంలో కొంతమంది ఆర్ఎంపి వైద్యులు ప్రజల ప్రాణాలతో ఆటలాడు కుంటున్నారు. మున్సిపల్ కాంప్లెక్స్ రూముల్లో ఆర్ఎంపి వైద్యుడు దిల్షాద్ ఓ క్లినిక్ నడుపుతూ జిల్లా వైద్యాధికారుల ఆదేశాలను చాలెంజ్ చేస్తున్నాడు. ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యులు ప్రథమ చికిత్స చేయాలి తప్ప ఎటువంటి వైద్యం చేయరాదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, యదేచ్ఛగా సూదులు వేయడం సెలైన్లు పెట్టడం చేయడం పరిపాట యింది. ఇక్కడ ఒక విషయం ఆ ఆర్.ఎం.పి వైద్యుడు క్లినిక్ లో లేకపోతే వారి సహాయకులు వచ్చిన రోగులకు ఏది పడితే అది సూదులు ఎక్కించడం సెలైన్లు పెట్టడం విస్మయానికి గురిచే స్తుంది, ఇదేంటని ప్రశ్నిస్తే నీళ్లు నములుతున్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటే మరొకరికి భయం ఉంటుందని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మహాలక్ష్మిదేవిగా నల్ల గంగమ్మ తల్లి



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
శ్రీకాళహస్తి దసరా మహోత్సవంలో భాగంగా బహుదూర్ పేట తెట్టు వద్ద వెలసిన నల్లగంగమ్మ తల్లి నాలుగవ రోజు మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు శుక్రవారం దర్శన మిచ్చిన అమ్మవారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. నల్ల గంగమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ కంటా రమేష్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# 'విశ్వాసం లేని వ్యక్తి బాలకృష్ణ.. ఆయనే పెద్ద సైకో'

**తాడేపల్లి:** అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలపై ఇటు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. మెగా అభిమానులు కూడా బాలయ్యను టార్గెట్ చేసి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. విశాఖలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ..'సంస్కారం లేని వ్యక్తి బాలకృష్ణ. మందు తాగి అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. చిరంజీవి తనతో సమానమని బాలకృష్ణ అనుకుంటారు. చిరంజీవి కాలిగోటికి బాలకృష్ణ పనికిరారు. స్వశక్తితో చిరంజీవి హీరోగా ఇండస్ట్రీలో స్థానం సంపాదించుకున్నారు. ఎన్టీఆర్ మీద చంద్రబాబు చెప్పులు వేయించిన రోజే బాలకృష్ణ చచ్చిపోయారు. బాలకృష్ణను కాల్పుల ఘటనలో కాపాడింది వైఎస్సార్. బాలకృష్ణ సినిమాలకు రేట్లు పెంచమని ఆదేశాలు ఇచ్చింది వైఎస్ జగన్. విశ్వాసం లేని వ్యక్తి బాలకృష్ణ. మెంటల్ సర్టిఫికెట్ ఉన్న వాళ్లకి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వకూడదు. చిరంజీవి ప్రకటన ద్వారా బాలకృష్ణ చెప్పిందంతా అబద్ధమని తేలిపోయింది. చిరంజీవి దంపతులను వైఎస్ జగన్ దంపతులు ఎంతో గౌరవించారు. చిరంజీవిపై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై జనసేన ఎలా స్పందిస్తుందో చూడాలి అని కామెంట్స్ చేశారు.

**చిరంజీవి కాలి గోటికి సరిపోవు బాలకృష్ణపై గుడివాడ ఫైర్**

వైఎస్సార్ జిల్లా...

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..'అసెంబ్లీలో బాలకృష్ణ జులాయిగా వ్యవహరించాడు. బాలకృష్ణ ఇంట్లో గన్ ఫైర్ ఘటనలో నిన్ను కాపాడింది వైఎస్సార్ మరిచిపోయావా?. వైఎస్ జగన్ సినీ



పరిశ్రమ పట్ల స్పందించిన తీరును స్వయాన చిరంజీవి లేఖ రూపంలో తెలిపారు. నాడు వైఎస్ జగన్ చిరంజీవిని ఎంత ఆప్యాయంగా వ్యవహరించారో అందరికీ తెలుసు. సినీ ఇండస్ట్రీని ఇంటికి పిలిచి వైఎస్ జగన్ సమస్యలను పరిష్కరించారు. అసెంబ్లీ సాక్షిగా వైఎస్ జగన్‌ని అప్రతిష్ట పాలు చేసేలా కూటమి నాయకులు విమర్శించే పనిగా పెట్టుకున్నారు. బసవతారక క్యాన్సర్ ఆసుపత్రికి కోట్ల రూపాయలు సీఎం సహాయ నిధికి డబ్బులు మంజూరు చేసింది జగన్ అని తెలిపారు.

**కాకినాడ..**

వైఎస్సార్‌సీపీ నాయకురాలు వంగా గీతా మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌పై బాలకృష్ణ, కామినేని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. మాజీ సీఎం పట్ల అసెంబ్లీలో బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం సభను అగౌరపరచడమే. అసెంబ్లీ అనేది ఎంతో పవిత్రమైన స్థలం. కేవలం 175 మందికి మాత్రమే ఆ పవిత్రమైన స్థలంలోకి వెళ్ళే అవకాశం వస్తుంది. చంద్రబాబు హయంలో టీడీపీ అధికారంలోకి వచ్చాకా.. ఎన్టీఆర్ పేరును ఒక జిల్లాకైనా పెట్టారా?. వైఎస్ జగన్ మాత్రమే ఎన్టీఆర్ పేరును ఒక జిల్లాకు పెట్టారు. వైఎస్ జగన్‌కు ప్రజలంటే అభిమానం. చిరంజీవి చాలా సౌమ్యమైన వ్యక్తి. ఎప్పుడు ఒక్క అడుగు తగ్గే ఉంటారు. వైఎస్ జగన్, చిరంజీవి ఎదుట వారిని గౌరవించే వ్యక్తులు. ఎవర్ని తక్కువ చేయాలనుకునే వ్యక్తులు కాదు. అలాంటి ఆ ఇద్దరు వ్యక్తులను చాలా తేలికగా మాట్లాడుతున్నారు. ఇది చాలా తప్పు. ఇక ముందు వైఎస్ జగన్, చిరంజీవిని తక్కువగా చేసి మాట్లాడవద్దు అని హితవు పలికారు.

**విశాఖ..**

మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ..'బాలకృష్ణ పెద్ద సైకో. బాలకృష్ణను మించిన సైకో మరొకరు లేరు. వైఎస్ జగన్‌కు బాలకృష్ణ క్షమాపణ చెప్పాలి. అసెంబ్లీలో బాలకృష్ణ తాగి మాట్లాడారు. చిరంజీవిని చూసి బాలకృష్ణ ఓర్వలేకపోతున్నారు. చిరంజీవి ఆధ్వర్యంలో సినీ బృందాన్ని వైఎస్ జగన్ ఎంతో ఆప్యాయంగా గౌరవించారు. తాగుబోతు బాలయ్యకు నోరే సరిగా తిరగదు. బాలకృష్ణ నటనకు ఏనాడు అవార్డుల రాలేదు. రికమండేషన్లతో అవార్డులు సాధించిన వ్యక్తి బాలకృష్ణ అని చెప్పారు.

**వైఎస్సార్ జిల్లా..**

నందమూరి బాలకృష్ణపై మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. అంజాద్ బాషా మాట్లాడుతూ.. 'అసెంబ్లీని బాలకృష్ణ అపహాస్యం చేశారు. మందు తాగి వచ్చిన వ్యక్తిలా నందమూరి బాలకృష్ణ ప్రవర్తించాడు. ఆయన వ్యాఖ్యలను వైఎస్సార్ పార్టీ పూర్తి ఖండిస్తుంది. బాలకృష్ణ వ్యాఖ్యలను చిరంజీవి సైతం ఖండించారు. బాలకృష్ణ వ్యాఖ్యలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కనీసం ఖండించలేదు' అని ఘాటు విమర్శలు చేశారు.

# కొత్తగా కారవాన్ పార్క్

**విశాఖపట్టణం :** రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ఆలోచనలు చేస్తోంది. ఈ క్రమంలోనే అల్లూరి జిల్లా లంబసింగి వద్ద కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇప్పటికే తాజంగి సమీపంలో భూమిని గుర్తించగా.. పర్యాటక శాఖ సీనియర్ అధికారులు ఇటీవల ఈ ప్రాంతంలో పర్యటించి కారవాన్ పార్కు ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. కారవాన్ పార్కుల ద్వారా పర్యాటకులను ఆకర్షించడమే కాకుండా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచాలనేది ప్రభుత్వం ఉద్దేశం.ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం కొత్త ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా కారవాన్ పార్కుల ఏర్పాటు తెరపైకి వచ్చింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇక ఆంధ్రా కశ్మీర్‌గా పేరొందిన లంబసింగి కి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ముఖ్యంగా ఈ వానకాలంలో లంబసింగి అందాలు కొత్త రూపు సంతరించుకుంది. ఈ అందాలను చూడటానికి, ఆస్వాదించడానికి ప్రకృతి ప్రేమికులు ఎక్కడెక్కడి నుంచో వస్తుంటారు. ఈ నేపథ్యంలో లంబసింగిని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా లంబసింగిలో పర్యాటకులను ఆకర్షించేందుకు కారవాన్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచించింది.

ఈ నేపథ్యంలో కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. లంబసింగిలో కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం తాజంగి సమీపంలోని ఒక ఎకరా ప్రభుత్వ భూమిని అధికారులు కేటాయించారు. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత స్థలాన్ని ఏపీ పర్యాటక శాఖ సీనియర్ ప్రాజెక్టు అధికారులు ఇటీవల పరిశీలించారు. కారవాన్ పార్కు ఏర్పాటుకు ఉన్న



సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో కారవాన్ పార్కులు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఏజెన్సీలో కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం మొత్తం ఐదు ప్రాంతాలను గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు. పాడేరు డివిజన్‌లో మూడు చోట్ల, రంపచోడవరంలో రెండుచోట్ల కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం స్థలాలు గుర్తించామని తెలిపారు. అలాగే అల్లూరి జిల్లాలో మొత్తం 147 హోంస్టేలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు.మరోవైపు వివిధ రాష్ట్రాలలో అమలవుతున్న కారవాన్ టూరిజం పాలసీలను అధ్యయనం చేసిన తర్వాత ఏపీ ప్రభుత్వం కారవాన్ టూరిజం పాలసీ తేసుంది. కారవాన్ టూరిజం పాలసీలో భాగంగా కారవాన్ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. అరకు , భీమిలి వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. గతంలో ఎన్నడూ చూడని ప్రాంతాలకు కూడా సందర్శకులను తీసుకువెళ్లేలా ఈ కారవాన్ పార్కులు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. కావాలనుకున్నప్పుడు విశ్రాంతి తీసుకునేలా ఈ వాహనాలు ఏర్పాటు చేస్తారు. ఇందులో వసతి సౌకర్యాలు, పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయనున్నారు. వాకింగ్ ట్రాక్‌లు, సిట్-అవుట్, బ్యాడ్మింటన్ కోర్టులు వంటి ప్రదేశాలు, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంచుతారు. అడవులలోని సుందరమైన ప్రదేశాలు, ప్రాంతాలకు సమీపంలో ఈ కారవాన్ పార్కులను అభివృద్ధి చేస్తారు.

# ఏపీకి క్యూ కడుతున్న ఐటీ సంస్థలు

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో అంతర్జాతీయ సంస్థ రానుందా అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే పలు ఐటీ సంస్థలు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. విశాఖ వేదికగా గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్ క్యాంపస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. తాజాగా మరో అంతర్జాతీయ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలిసింది. యాక్సెంచర్ సంస్థ ఏపీలో కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. ఈ క్యాంపస్ ఏర్పాటు ద్వారా 12 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని వెల్లడించింది. విశాఖపట్నం వేదికగా యాక్సెంచర్ కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు రాయిటర్స్ సంస్థ పేర్కొంది. ఈ ప్రతిపాదనలు ప్రస్తుతం చర్చల దశలోనే ఉన్నాయని.. అనుమతులు లభించడానికి మరికొంత సమయం పడుతుందని తెలిపింది.మరోవైపు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం వాటికి 99 పైసలకే ఎకరం చొప్పున భూములు కేటాయించింది. ఈ నేపథ్యంలోనే యాక్సెంచర్ సంస్థ కూడా విశాఖలో కొత్త క్యాంపస్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. క్యాంపస్ ఏర్పాటు కోసం విశాఖలో పది ఎకరాలు భూమి కావాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిసింది. యాక్సెంచర్ ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే దీనిపై యాక్సెంచర్ సంస్థ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.మరోవైపు విశాఖకు




టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థల రాకతో 20 వేల ఉద్యోగాలు లభిస్తాయని అధికారులు చెప్తున్నారు. కాగ్నిజెంట్ 183 మిలియన్ డాలర్లు, టీసీఎస్ 154 మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నాయి. అటు తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ తర్లువాడలో ఏర్పాటు చేయనుంది. ఆ రకంగా విశాఖపట్నానికి ఐటీ సంస్థలు తరలి వస్తున్నాయని అధికారులు చెప్తున్నారు. ఇక గూగుల్ డేటా సెంటర్ కోసం సింగపూర్ నుంచి సముద్రంలో కేబుల్స్ తీసుకురావాలనే ఆలోచనలో అధికారులు ఉన్నారు. మొత్తానికి ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యం దిశగా అడుగులు పడుతున్నాయి.

## లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడమే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

చేకూరుస్తుందని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టమ్ లో రైలు, రోడ్డు, జల రవాణాతోపాటు పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందని చెప్పుకొచ్చారు. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని వెల్లడించారు. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుందని వివరించారు. ఏపీకి ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు పెద్దఎత్తున వస్తున్నాయని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టమ్ లో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఉద్ఘాటించారు. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఆ జిల్లాల్లో బ్లాక్ సాయిల్..**

'భారతదేశ లాజిస్టిక్స్ కాస్ట్ రూ.24 లక్షల కోట్లు. పాత్ హోల్స్ ఫ్రీ రోడ్లు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. డబ్బులు ఎంతైనా ఫర్వాలేదు.. అయితే పాత్ హోల్ ఉంటే వదిలిపెట్టనని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ఆదేశించాను. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బ్లాక్ సాయిల్ అవ్వడంతో వెంటనే రోడ్లు దెబ్బతింటున్నాయి. రాయలసీమలో ఆ ఇబ్బంది ఉండదు. మొదట్లో గుంతల మూలంగా కోల్‌కత్తా నుంచి చెన్నైకి వెళ్లాలంటే నాలుగైదు రోజులు పట్టేది. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయితో మాట్లాడి స్వర్ణ చతుర్భుజికి శ్రీకారం చుట్టాం. రోడ్లు నాగరికతకు చిహ్నం. 4,739 కిలోమీటర్లు జాతీయ రహదారులు ఏపీలో ఉన్నాయి. వెయ్యి స్కేర్ కిలోమీటర్లకు 53 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉన్నాయి. ఇప్పుడున్నవి కాకుండా రెండు లైన్లు, నాలుగు రైల్వే లైన్లు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అలాగే హైస్పీడ్ రైల్వే కారిడార్‌కూ కేంద్రం అంగీకరించింది' అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు.

**విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు..**

'హైదరాబాద్- బెంగళూరు కారిడార్, హైదరాబాద్- చెన్నై కారిడార్ నాలుగు లైన్ల రైల్వే లైన్లు రాబోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నంలో రైల్వేజోన్‌ను ఏర్పాటు చేశాం. ఆంధ్రప్రదేశ్ నుంచి హైస్పీడ్ రైళ్లు కూడా వెళ్లనున్నాయి. 1053 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం ఏపీకి ఉంది. గుజరాత్ తర్వాత 320 మిలియన్ టన్నుల కెపాసిటీతో మనం హ్యాండిల్ చేయొచ్చు. అయితే 12 మిలియన్ టన్నులను మాత్రమే.. ఇప్పుడు హ్యాండిల్ చేయగలిగే రెండో స్థానంలో ఏపీ ఉంది. రామాయపట్నం ఏప్రిల్ 26వ తేదీకి, మచిలీపట్నం డిసెంబర్ 26వ తేదీకి పూర్తిచేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం. ఫిషింగ్ హార్బర్‌లు అన్ని పూర్తయితే మత్స్యకారులకు ఉపాధి లభిస్తోంది. అమరావతి నుంచి కృష్ణా నదిలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్ట్ చేశాం. ఏపీలో ఆరు ఎయిర్‌పోర్టుల ఆపరేషన్ జరుగుతున్నాయి.. ఇంకొక్కటి విశాఖపట్నం ఎయిర్ పోర్టు నడుస్తోంది. విశాఖపట్నంలో రానున్న ఆగస్టు కల్లా మరో ఎయిర్ పోర్టు ఆపరేషన్‌కు వస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్యాసింజర్ ట్రాఫిక్ పెరిగింది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## డయేరియా వ్యాప్తి నివారణకు చర్యలు

-మొదటిపేజీ తరువాయి

ఆప్రాంతాలను పూర్తిగా కంటైన్మెంట్ చేసి వివిధ ఫుడ్ స్టాల్స్ ను పూర్తిగా నిలిపివేయడంతో పాటు మంచినీటి పైపు లైన్ల లీకేజీలను పూర్తిగా నియంత్రించాలని చెప్పారు. ఇటీవల విజయవాడ, గుంటూరు నగరాల్లో డయేరియా వ్యాప్తి చెంది స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అలాంటి సమయాల్లో అధికార యంత్రాంగం తక్షణం స్పందించి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతోపాటు ఫుడ్ స్టాల్స్ ను పూర్తిగా మూసివేయించా లని ఆదేశించారు.మంచినీటి పైపులైన్లు లీకేజీలు లేకుండా ఎప్పటి కప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదే విధంగా అన్ని చేతి పంపులను,బోర్ వెల్స్ ను ఎప్పటికప్పుడు తనిఖీ చేయడంతో పాటు నీటి నాణ్యత పరీక్షలు కూడా చేయించాలని చెప్పారు. ఏగ్రామం లేదా వార్డులో ఎక్కడైనా డయేరియా లేదా జిఇ కేసులు వస్తే వెంటనే తక్షణ చర్యలు తీసుకుని ఆయా ప్రాంతాలను పూర్తిగా కంటైన్మెంట్ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు. డ్రైన్ల వెంబడి ఉండే మంచినీటి పైపులైన్లు లీకేజీలు లేకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సిఎస్ విజయా నంద్ అధికారులను ఆదేశించారు. ఈవిషయంలో మున్సిపల్, పంచాయితీ రాజ్ శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎక్కడైనా అధికారుల పర్యవేక్షణ లోపం లేదా నిర్లక్ష్యం కారణంగా డయేరియా లేదా జిఇ కేసులు ప్రబలితే ఎంతమాత్రం సహించేదని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు. గోదావరి,కృష్ణా నదులకు వరద ప్రవాహం పెరుగుతున్నందున ఆయా నదుల పరివాహక ప్రాంతాల జిల్లా కలక్టర్లు పూర్తి అప్రమత్తంగా ఉండి ఎప్పటి కప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని సిఎస్ విజయా నంద్ ఆదేశించారు. రానున్న మూడు రోజులు వర్షాలు, భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలక్టర్లను ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి, ఆర్టీజిఎస్ సిఇఓ, ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వివిధ నదుల్లో ప్రస్తుతం వరదనీటి ప్రవాహం, వివిధ రిజర్వాయర్లతో నీటి ప్రవాహం,రానున్న రెండు మూడు రోజులకు సంబంధించిన వాతావరణ ముందస్తు సమాచారం తదితర వివరాలను సిఎస్ కు వివరించారు.

## ఎస్కేయూ అక్రమాలపై విచారణకు కమిటీ

-మొదటిపేజీ తరువాయి



ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభ్యులు ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ... పారదర్శకంగా విశ్వవిద్యాలయాలు నడిపించాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఉందని తెలిపారు. గురువారం ఆంధ్రా యూనివర్సిటీలో ఒక విద్యార్థి ఫిట్స్‌తో చనిపోయారని.. దీనిపై కొన్ని విద్యార్థి సంఘాలు ఆందోళన చేయడం సరికాదన్నారు. ప్రభుత్వపరంగా ఎలాంటి తప్పు లేకపోయినా రాజకీయాలు చేయడం సరికాదని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా యూనివర్సిటీ వీసీలను నియమిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీని టాప్ -100 వర్సిటీల్లో ఒకటిగా తీర్చిదిద్దే బాధ్యతను ముఖ్యమంత్రి తనకు అప్పగించారని పేర్కొన్నారు. కొంతమంది వారి స్వార్థం కోసం కావాలని విశ్వవిద్యాలయాల్లో గొడవలు సృష్టించడం బాధాకరమన్నారు.

**పాలిటెక్నిక్ కళాశాలలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు**

రాష్ట్రంలో భవనాలు లేని పాలిటెక్నిక్ కళాశాలలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు మంత్రి నారా లోకేశ్ శాసనసభలో తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు కళాశాలల భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. చోడవరం, పొన్నూరు, బేతంచర్ల, మైదుకూరు, గుంతకల్లు కాలేజీలకు భూములు కేటాయించామని.. మచిలీపట్నం, కేఆర్ పురం, అనపర్తిలో త్వరలో కేటాయిస్తామని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎంపీ లాడ్స్, సీఎస్ఆర్ నిధులను అనుసంధానించి సొంత భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లు 70శాతంగా ఉన్నాయన్నారు. కన్వెన్షనల్ కోర్సులకు ఎవరూ రావడం లేదని.. వాటిని రీడిజైన్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## తీవ్ర అల్పపీడనం.. భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

సముద్రంలో వేటకు వెళ్లకుండా ఉండాలని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పొంగిపొర్లే కాలువలు, రహదారులు దాటే ప్రయత్నాలు చేయరాదని, ఈదురుగాలులు వీచే సమయంలో చెట్లు, లేదా శిథిల భవనాల వద్ద నిలబడరాదని హెచ్చరించారు. ప్రజలు ప్రభుత్వ సూచనలు పాటించి, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను లేదా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని అన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# కృష్ణగిరిలో 100 కిలోల గంజాయి స్వాధీనం

## - ముగ్గురు అరెస్ట్



**కృష్ణగిరి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26 :**
ఆంధ్రప్రదేశ్‌లోని కుప్పం ప్రాంతం నుండి కృష్ణగిరి మార్గంగా మదురై సహా తమిళనాడులోని పలు జిల్లాలకు గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందిన నేపథ్యంలో కృష్ణగిరి మద్యనిషేధ విభాగ పోలీసులు శనివారం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. కృష్ణగిరి-కుప్పం రహదారిలోని చిన్నేపల్లి వద్ద రహస్య సమాచారం ఆధారంగా వాహనాలను ఆపి తనిఖీ చేసిన పోలీసులు, ఆంధ్రా రిజిస్ట్రేషన్ కలిగిన టాటా సుమో వాహనంలో 100 కిలోల గంజాయి తరలిస్తున్నట్టు గుర్తించారు. ఈ సందర్భంగా మదురై జిల్లా అయ్యంపట్టు గ్రామానికి చెందిన వెల్లపాండీ, చిత్తూరు జిల్లాకు చెందిన వేణుగోపాల్, హరికృష్ణలను అరెస్ట్ చేశారు. గంజాయి రవాణా కోసం వాడిన టాటా సుమో వాహనం, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి మరింత దర్యాప్తు జరుపుతున్నట్లు మద్యనిషేధ విభాగ పోలీసులు తెలిపారు.

# నిమ్మకు నీరెత్తినట్టుగా విద్యాశాఖ అధికారుల తీరు

## ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ప్రవీణ్ కుమార్



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
పలమనేరు, గంగవరం పట్టణంలోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఈనెల 22వ తేదీ నుంచి దసరా సెలవులు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఏమాత్రం ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయకుండా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలల్లో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పలమనేరు పట్టణంలో ఉన్నటువంటి అన్ని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం లెక్కచేయకుండా మరి ఇష్టానుసారం పాఠశాలల్లో క్లాసులు నిర్వహించుకుంటూ ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కుతున్నారని ఆయన అన్నారు. ఈ విధంగా జరుగుతుందని పలుమార్లు పలమనేరు మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేసినప్పటికీ వాటిని ఏమాత్రం లెక్కచేయకుండా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో యధావిధిగా సెలవు దినాల్లో క్లాసులు నిర్వహించారు. వారిని అడ్డుకోవడానికి వెళ్ళినటువంటి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకుల పైన తప్పుడు మాటలు చెప్పి డీఎస్పీ దగ్గర బెదిరించడం జరిగింది. ఈ విధంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలను వాటి యొక్క గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని డీఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్ పలమనేరు నియోజకవర్గ కార్యదర్శి రిషి, విద్యార్థి నాయకులు అమాంశ్ పాల్గొన్నారు.

# కుప్పమ్మ సేవలో పాల్గొన్న

# టిడిపి జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్

## ఎస్ఆర్ పురం మండలంలో సుడిగాలి పర్యటన చేసిన జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
ఎస్ఆర్‌పురం మండలం పుల్లూరు గ్రామ దేవత కుప్పమ్మ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్ అమ్మవారి సేవలో పాల్గొన్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుడి పెద్దలు చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్‌ను ఘనంగా సన్మానించి సత్కరించారు, అనంతరం టిడిపి నాయకులు జిల్లా అధ్యక్షుడు సీఆర్ రాజన్‌ను ఘనంగా సన్మానించి సత్కరించారు. అలాగే టిడిపి జిల్లా నాయకుడు బాలాజీ నాయుడు నివాసనికి విచ్చేశారు అలాగే ద్వారకా నగరంలో టిడిపి నాయకుడిని పరామర్శించారు. అలాగే కమ్మ కండిగ గ్రామంలో టిడిపి నాయకులను పరామర్శించారు. భూ అలాగే పద్మపురంలో శ్యామ్ నాయుడు భార్య డీఎస్సీలో సెలెక్ట్ కావడంతో ఆమెను జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్ సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమనాయుడు, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ నాగేశ్వరరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయచంద్ర నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయుడు, టిడిపి జిల్లా నాయకులు బాలాజీ నాయుడు, రమేష్ నాయుడు, వెంకటేష్ నాయుడు, గొల్లపల్లి సుబ్రహ్మణ్యం నాయుడు, బాల్ల దేవరాజు, నాయుడు ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటాచలం, మైనారిటీ నాయకుడు మహబూబ్ బాషా, దాము, వెంకటేష్, సుందరం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి అలంకారంలో శ్రీ శ్రీ యల్లమ్మ అమ్మవారు



**సదుం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
సదుంమండలం తాటిగుంటపాళెం పంచాయతీ పాపి రెడ్డి పల్లెలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ స్వామి పూజాకార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త డి.దామోదర్, కార్యనిర్వాహకులు డి.మధుశేఖర్, డి.వాసు, పాపిరెడ్డిపల్లి గ్రామప్రజలు పూజా కార్యక్రమా లు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో పెద్దఎత్తున భక్తులు లక్ష్మీదేవి అలం కారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు.

# శ్రీలక్ష్మీ గణపతి అలంకారంలో అమ్మవారు



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
పులిచెర్ల మండలం జాంద్రపేట శ్రీమల్లేశ్వరస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీలక్ష్మీ గణపతి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం అమ్మవారికి కలశ పూజ, అభిషేకము అర్చనలు, పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఉభయదారులుగా కమ్మపల్లి వాస్తవ్యులు ఎల్. రెడ్డి శేఖర్ నాయుడు పూజా కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉభయదారులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఆరిమాని గంగమ్మ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న

# ఎంపీ దగ్గుమల్ల జిల్లా అధ్యక్షుడు సిఆర్ రజన్



**ఎస్ఆర్‌పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
ఎస్ఆర్‌పురం మండలం ఆరిమాకుల పల్లెలో వెలసిన శ్రీ ఆరిమానీగంగమ్మ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు సిఆర్‌రాజన్ అమ్మవారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆరిమానీ గంగమ్మను దర్శించుకున్నారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అలాగే చిత్తూరు జిల్లా ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్‌రాజన్‌ను ప్రత్యేకంగా సన్మానించి సత్కరించారు అనంతరం అమ్మవారి ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమనాయుడు, టిడిపి జిల్లా నాయకులు గంధమనేని రాజశేఖర్ నాయుడు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయ చంద్ర నాయుడు, వాసు నాయుడు ఐ టీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు గంధమనేని నరేష్, మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయుడు బాలాజీ నాయుడు పైనేని మురళి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కిషన్ చంద్, మంగుంట టిడిపి యువ నాయకుడు జీవన్ రెడ్డి, గొల్లపల్లి సుబ్రహ్మణ్యం నాయుడు దేవరాజులు నాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు జలంధర్ నాయుడు హిమాచలపతి రెడ్డి సిద్దయ్యశెట్టి, వెంకటరమణ ఆలయ ఈవో వెంకట్ రాయల్ అర్చకులు వెంకటాచలపతి రాజేంద్ర ప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శికి ఘనస్వాగతం




**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
అన్నమయ్య జిల్లా యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా నియమితులై పీలేరుకు విచ్చేసిన నాగ మధు యాదవ్ కి ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మధుయాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ నాయక త్వంలో కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు రాబోతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే నేతలకు తగిన గుర్తింపు లభిస్తుందని అందుకుతానే ఒక నిదర్శనం అని స్పష్టం చేశారు. అలాగే,యువత దేశ భవిష్యత్తు అని, వారిని సక్రమంగానడిపిం చడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీజిల్లా కార్యదర్శి యూసఫ్,ఎన్.ఎస్. యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్, నాగ సాయి, రెడ్డి కుమార్, ముబారక్ రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఉచిత వైద్య శిబిరం

## డాక్టర్ కృష్ణ చాణిక్య



**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
వెదురు కుప్పం మండలం ఆళ్ల మడుగు గ్రామంలో సర్పంచ్ నవనీతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ చాణిక్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశం వరకు మండలంలోని ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మహిళలకు వివిధ రకాలైన పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని గ్రామంలోని మహిళలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గంగమ్మ సేవలో ప్రముఖులు

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**



శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను పలువురు ప్రముఖులుదర్శించుకున్నారు. దసరామ హోత్సవాలలో భాగంగా జరుగుతున్న ధనలక్ష్మి అలంకరణకు బోయకొండ మాజీ చైర్మన్ ఎస్.కె వెంకటరమణా రెడ్డి, అదేవిధంగా జిల్లా పంచాయతీ అధికారిని ధనలక్ష్మిలు అమ్మవారిని దర్శించుకున్నారు. వారిని సాదరంగా ఆహ్వానం పలికి అమ్మవారి దర్శన భాగ్యంకల్పించారు. అనంతరం యాగశాలలో జరుగుతున్న హెూమాది కార్యక్రమాలలో భాగస్వాములు చేశారు. ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం సత్కరించారు.

# మహాలక్ష్మిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ.



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
వీకోట పట్టణం దుర్గానగర్‌లో వెలసియుండు శ్రీదుర్గామాత 14వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజు అమ్మవారు మహాలక్ష్మిగా ప్రజలకు దర్శన నిచ్చినది. అమ్మవారి అభిషేకము, పూజలులో భాగంగా దుర్గామాత ఆలయమాజీ ధర్మకర్త సీఎం సుబ్రహ్మణ్యం రాజు కుటుంబము, ఉపాధి హామీ ఎపిఓ సిబ్బంది, ప్రత్యేకంగా పాల్గొన్నారు. కార్యక్రమాలలో భక్తులు అశేషసంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి దర్శనము తీర్థప్రసాదాల అనంతరము భక్తులకు ప్రసాద వియోగము జరిపించినారు. కార్యక్రమంలో ఆల యధర్మకర్త డాక్టర్ ఎస్ ఆర్ దామోదర్ రెడ్డి సెక్రటరీ వై జగన్మోహన్ రెడ్డి, ఆలయ పాలకమండలి పాల్గొని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు ఎదురుకాకుండా సహాయ సహకారాలు అందించినారు.

# మోహిని దేవి అలంకారంలో

# శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
పులిచెర్లమండలం కల్లూరు శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరవణ రాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారు మోహిని దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆల యంలో ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి గావించారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# ధనలక్ష్మి దేవిగా అవతరించిన బోయకొండ గంగమ్మ

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,సెప్టెంబర్ 26:**



శక్తిస్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహెూత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారు ధనలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయాన్నే ఆల య అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు, అభిషేకం, ధనలక్ష్మి, అలంకరణ జరిగింది. అనంతరం యోగశాలలో ఉభయదారుల ఆధ్వర్యంలో వివిధరకాల హెూమాది కార్యక్రమాలు నిర్వహించారు. తిరుపతికి చెందిన వేణుగోపాల్ రెడ్డి, సుగుణ, మదనపల్లి ధనలక్ష్మి, శివ ప్రసాద్, బెంగళూరు బసవరాజ్, వేద కృష్ణప్ప, శకుంతల, చౌడేపల్లి సుశీల, అంజన్ కుమార్, పుంగనూరు గీతాదేవి, రామిరెడ్డి, ప్రగతి, పులిచెర్ల మురళీ మోహన్, రెడ్డి కలికిరి శ్రీనివాసులు, శ్రీలక్ష్మి, ములభాగలు హనుమప్ప, విద్యావతి, బెంగ ళూరు బసవరాజ, హేమాలు, ఉభయదారుల వ్యవహరించారు. వారందరికీ ఈవో ఉపకమిష నర్ ఏకాంబరం అమ్మవారి ప్రతిమ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

# ధనలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
పులిచెర్ల మండలం కల్లూరు విరుపాక్షం ఆలయంలో శుక్రవారం శరన్నవరాజ ఉత్సవాల్లో భాగంగా ధనలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం అమ్మవారికి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మంజునాథ దీక్షితులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఉభయ దారులుగా కల్లూరు వాస్తవ్యులు నాగరాజు, జగదీశ్వరి బాయ్ కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమంలో వ్యవహరించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.



# లక్ష్మీదేవి అలంకారంలో

# శ్రీ విశాలాక్షి అమ్మవారు

**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 26:**
పులిచెర్ల మండలం దేవలంపేట శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో ఐదవ రోజు శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని లక్ష్మీదేవి అలంకారంలో అలంకరించి అర్చనలు, పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి గావించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# పరిశ్రమల్లో స్థానికులకు

# 30శాతం రిజర్వేషన్ కల్పించాలి

## -ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

**(శ్రీకాళహస్తి, వెలుగు న్యూస్)**



పరిశ్రమల్లో స్థానికులకు 30 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా శుక్రవారం ఆయన మాట్లాడారు. పరిశ్రమల్లో స్థానికులకు కాకుండా స్థానికేతరులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ... స్థానికుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పాటు చేసే పరిశ్రమల్లో... ఏర్పాటుచేసి ఉత్పత్తిని కొనసాగిస్తున్న పరిశ్రమలలోనూ స్థానికులకు రిజర్వేషన్ అంశాన్ని ప్రభుత్వం పరిగణలోనికి తీసుకోవాలన్నారు. భూములు ఇచ్చి పరిశ్రమల ఏర్పాటుకు సహకరించిన స్థానికులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143